# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## 3 గంటల కరెంట్‌తో రైతుకు కన్నీరే..



చిట్యాల : 3 గంటల కరెంట్ అంటే ఎవుసం మానుకొమ్మన్నట్టే. ఆ కరెంట్‌తో రైతులకు కన్నీరు తప్ప మిగిలేదేమీ లేదు. 3 గంటలంటే 5 హెచ్‌పీకి బదులు 10 హెచ్‌పీ మోటర్ పెట్టాలె. లోడ్ ఎక్కువైతే మోటర్, వైర్, ఒక్కోసారి ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలిపోతది. ఇది ఖర్చుతో కూడుకున్న పని. ఎవుసం మానుకొని కంపెనీల సుట్టూ తిరగాల్సి వత్తది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తోని చేనుకు సరిపోను నీరు పారిచ్చుకుంటున్నం. మళ్లా కాంగ్రెస్ పాలనలో ఎదురైన కరెంట్ కష్టాలు గుర్తొత్తానయ్. అందరు ఒకేసారి మోటర్లు ఆన్ చేయడంతో లోడ్ పడి ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోతయి. 3 గంటలు కరెంట్ ఇత్తె ఎవుసం బంద్ చేసుకోవాల్సి వత్తది.

*–చింతల చిన్న వీరయ్య,*

## కరెంట్ కష్టాలు తీర్చింది కేసీఆరే..



కాటారం, నవంబర్ 25 : రైతులకు కరెంట్ కష్టాలు తీర్చింది సీఎం కేసీఆరే. సాగుకు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఉచితంగా ఇస్తున్నడు. ఇప్పుడు భూములన్ని పచ్చబడ్డయి. కాంగ్రెసోళ్లు పంటల సాగుకు 3 గంటల కరెంట్ సరిపోతుందని చెబుతుండ్రు. వాళ్లొస్తె మళ్లా కష్టాలు మొదలైతయ్. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే రూ. లక్ష వరకు ఖర్చయితది. ఆ ఖర్చును ఎవరు భరిస్తరు? బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చేది. కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంట్‌తో పంటలు పండించలేం. వాళ్లను నమ్మడానికి మేము తిక్కోళ్లం కాదు. మా బతుకులు బాగు చేసే వ్యక్తి కేసీఆరే. కాంగ్రెస్ మాటలు పచ్చి అబద్ధాలు. వాళ్ల మాటలు నమ్మి మోసపోము.

*–నడిగోట సత్యం, రైతు, చింతకాని, కాటారం*

## ఎవుసం తెల్వనోడు ఎన్నో మాట్లాడుతడు..



మల్హర్ : ఏనాడు ఎవుసం చేయనోడు ఎన్నో అబద్ధాలు మాట్లాడుతడు. రేవంత్కు ఎవుసం గురించి ఏం తెలుసు. 10 హెచ్‌పీ మోటర్ల ద్వారా రైతులకు 3 గంటల కరెంట్ సరిపోతదని మాట్లాడుతున్నడు. అసలు రైతులు 10 హెచ్‌పీ మోటర్లను వాడరనే విషయం ఆయనకు గాని, ఆ పార్టీ నాయకులకు తెల్వకపోవడం విచారకరం. మరోసారి రైతు ద్రోహిగా మిలిగిపోయాడు రేవంత్‌రెడ్డి. కరెంట్ గురించి కాంగ్రెసోళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదు. సీఎం కేసీఆర్ 24 గంటలు నిరంతరాయంగా ఇస్తుంటే కాంగ్రెస్ వాళ్లకు కండ్లు మండుతున్నయ్. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేది. కానీ అదే బీఆర్ఎస్ పాలనలో కరెంట్ అసలు పోవడం లేదు. కాంగ్రెస్ పాలన, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు చాలా తేడా ఉంది. కరెంట్ 24 గంటలు ఇచ్చి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యం. కరెంట్ విషయంలో రాజకీయం చేస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు. అవగాహన లేని కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలె. ఒకప్పుడు రాత్రిళ్లు పోలం కాడికి పోయి కరెంటు ఎప్పుడొస్తదా అని చూసుకుంట పాము, తేలు కాటుకు గురై చనిపోయినోళ్లున్నరు. ఇప్పుడు కేసీఆర్ పుణ్యమాని రాత్రుళ్లు పొలాలకు పోవుడే బంద్ అయింది. గతంలో లో వోల్టేజీతో రైతులు ఇబ్బంది పడ్డరు. మోటర్లు కాలిపోయి నష్ట పోయింగ్రు. వారి 60 ఏండ్ల పాలన చూసి విసిగిపోయే రైతులమంతా బీఆర్ఎస్ వైపు ఉన్నం.

*– కోట లింగయ్య, రైతు, మల్లారం, మల్హర్ మండలం*

## కాంగ్రెస్ పాలనలో నరకం చూశాం



కృష్ణ కాలనీ : తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తుడడంతో ధాన్యం దిగుబడి బాగా పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇచ్చె లోవోల్టేజి కరెంట్‌తో రైతులు అష్టకష్టాలు పడ్డరు. ఇష్టమొచ్చినప్పుడు కరెంట్ రావడంతో రాత్రిపూట బోర్ల వద్ద జాగారం చేసెటోళ్లం. ఖర్చులు పెరిగి పంట దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేది కాదు. ఇప్పుడు సీఎం కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంట్‌తో పంటలు మంచిగ పండి దిగుబడి పెరిగింది. రైతుబంధుతో పెట్టుబడి తిప్పలు తప్పింది. దీంతో ఎన్నో కుటుంబాలు బాగుపడ్డయి. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే మళ్లా అన్ని కుటుంబాలు ఆగమయ్యే పరిస్థితి వత్తది.

*–మూడికె ప్రభాకర్, రైతు, వేశాలపల్లి, జయశంకర్ భూపాలపల్లి*

## ధరణితో రైతులకు పట్టిన దరిద్రం పోయింది



కృష్ణకాలనీ : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులకు పట్టిన దర్రిమంతా పోయింది. ధరణితో ప్రభుత్వంపై పూర్తి నమ్మకం కలిగింది. దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట పడింది. గతంలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన వాళ్లకు భూమి పట్టా అయ్యేది. పట్వారీల వ్యవస్థలో ఎవ్వరికి చెప్పుకోలేని లంచాలు అడిగెటోళ్లు. మా భూములు మా పేరు మీద పట్టా కావాల్నంటె పనులు బంద్ పెట్టుకొని ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరిగి కాళ్లు అరిగేది. అప్పటికీ పట్వారీలు పైసలు తీసుకొని ఒకరి భూమినా మరొకరి పేరు మీద ఎక్కించి రైతులను ఇబ్బందులకు గురి చేసేటోళ్లు. ఇప్పుడు ధరణితో అలాంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయి. స్లాట్‌బుక్ చేసుకున్న 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ అయితాంది. ఎంత ప్రయత్నించినా రైతుల భూములు అక్రమణకు గురైతలేవు. ధరణిలో మా భూములను మ్యాప్ ద్వారా చాలా సులభంగా చూసుకుంటున్నం. పాత, కొత్త పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నం. మా భూములకు కూడా విలువ పెరిగింది. ధరణితో రైతులకు అనేక లాభాలున్నయి. ఇవ్వన్ని రేవంత్‌రెడ్డికి కనపడుతలేవా? ధరణిని తీసేసి సముద్రంలో పడెయ్యాలని అంటున్నడు. కొంచెమైనా సిగ్గుండాలి. మీ కాంగ్రెస్ పాలనలో రిజిస్ట్రేషన్ చేయించుకొని పడిగాపులు కాసెటోళ్లం. కాంగ్రెస్ లీడర్లు భూముల పేరిట అక్రమంగా సంపాదించెటోళ్లు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తానంటున్నవా? నీ లాంటి లీడర్‌కు పైసలిచ్చి మా భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్నా రేవంత్‌రెడ్డి. రైతుల బాగోగులను చూసుకునేది కేవలం కేసీఆర్ ఒక్కడే. అలాంటి నాయకుడిని మళ్లీ గెలిపించుకొని మాకు అండగా ఉంచుకుంటాం. ధరణిని తీసేస్తామంటున్న కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి రాకుండా తరిమి కొట్టాలి.

*– ఏలేటి గోపాల్‌రెడ్డి, రైతు, జంగేడు, భూపాలపల్లి*

## కొత్త మోటర్లు ఎట్ల కొనాలె..



వెంకటాపురం (నూగూరు) : గతంలో నేను వెంకటాపురం మండలంలో మిరప తోట వేశా. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ లేక ఎక్కువ ఖర్చుతో డీజిల్ ఇంజిన్లతో తోటకు నీళ్లందించెటోళ్లం. కేసీఆర్ 24 గంటలు కరెంట్‌తో ఇచ్చుడే కాక, భూముల వద్ద కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు వేసి ఉచిత విద్యుత్‌తో రైతులకు మేలు చేశారు. కేసిఆర్ ప్రభుత్వంలో రైతులకు వ్యవసాయానికి ఖర్చు తగ్గింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉన్న మోటర్లు పీకి కొత్త మోటర్లు ఎట్ల కొనేలె. మళ్లీ అప్పులు చెయ్యాల్నా.?

*– చిట్టెం రవి , రైతు, వెంకటాపురం (నూగూరు)*

## ధరణి తీసేస్తే మళ్లా ఆఫీస్‌ల చుట్టూ తిరుగుడే..



మహదేవపూర్ : గత పాలనలో పాత రెవెన్యూ పద్ధతితో చాలా ఇబ్బంది పడ్డం. అప్పుడు భూరికార్డులన్ని తప్పుల తడకగా ఉండేది. అధికారులు చేసిన తప్పులకు రైతులు ఇబ్బంది పడాల్సి వచ్చేది. రైతుల నడుమ గొడవలు జరిగేది. రికార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసేందుకు ఆఫీస్‌ల సుట్టూ తిరిగినా పని కాకపోయేది. సీఎం కేసీఆర్ ధరణి తీసుకవచ్చినంకనే రైతుల భూములకు రక్షణ ఏర్పడ్డది. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరుగుతులేవు.అంతా ఆన్‌లైన్ కావడంతో రెవెన్యూ ఆఫీస్‌ల పని కూడా సులభంగా అయితాంది. భూరికార్డులు ఆన్‌లైన్‌లో భద్రంగా ఉండడంతో మేము ధీమాగా ఉన్నం. రైతులకు ఇంత మేలు చేస్తున్న ధరణి తీసేస్తామని రేవంత్ రెడ్డి అంటాండు. ధరణి తీసేస్తే మళ్లా పాత రోజులే వస్తయ్. భూ రికార్డులు ఆగమయ్యే ప్రమాదం ఉంది. పాత రెవెన్యూ విధానంతో దళారులు, మధ్యవర్తులు పుట్టుకొత్తరు. రైతులకు మునుపటి కష్టాలే ఏర్పడుతయ్. గిప్పుడే రైతులు నిశ్చింతగా ఉన్నరు. వందకు వంద శాతం ధరణితోనే రైతులకు మేలు జరుగుతాంది.

*– గద్ద సమ్మిరెడ్డి, రైతు, బొమ్మాపూర్, మహదేవపూర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా*

## మళ్లీ వలసలు తప్పవు



రేగొండ : ఎవుసానికి 3 గంటల కరెంట్ ఇస్తం అని చెప్తున్న కాంగ్రెస్ తప్పిదారిన వస్తె రైతులు ఎవుసం బంద్ పెట్టి పట్టణాలకు వలసలు పోవాల్సి వస్తుంది. మాకు ఇప్పడున్న 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లకు సరిపడా కరెంట్ ఇవ్వకుండా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలి, 3 గంటల కరెంట్ సరిపోతదని మాట్లాడుతున్న పిచ్చి రేవంత్‌రెడ్డికి ఎవుసం అంటే ఏందో తెలుసా? వాళ్లు వస్తే ఎద్దు, ఎవుసం వదిలి వలస పోవల్సిందే. కేసీఆర్ సార్ దయవల్ల కరెంట్, నీళ్లు నిరంతరంగా ఇవ్వడంతో గ్రామాలకు వచ్చి ఎవుసం చేస్తూ నాలుగు పైసలు కూడబెట్టుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నం. మంచిగ పిల్లలను చదివించుకుంటున్నం. ఆర్థికంగా ఎదుగుతున్న సమయంలో దిక్కు మాలిన కాంగ్రెస్ పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నది. ఈ సారి ఆ పార్టీపై పోటీచేస్తున్న వారందరినీ చిత్తు, చిత్తుగా ఓడిస్తం. అవ్వ తోడుగా వాళ్లను రానియ్యం.

*–సదయ్య, రంగయ్యపల్లె, రేగొండ మండలం*

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**REAL ESTATE**



★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316686

**వ్యవసాయ భూమి అమ్మబడును**

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మిపూర్, పరకాల-హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

**FLATS FOR SALE**



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832
NTW-321472

**LOST PASSPORT**

BANGALORE GOPI, S/o. NAIDU GANGULA BANGALORE, Passport Number: E863497, Date of Issue: 22-11-1988, Place of Issued: Hyderabad, My Passport Lost while Shifting my House from Kazipet to Siddarth Nagar.

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565